# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 17 ఆగస్టు, 2025 | పేజీలు :08


## ఫాక్స్ చైర్మన్‌ను పరామర్శించిన విప్



**ప్రజాపక్షం/కొడిమ్యాల:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపెల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు ఫ్యాక్స్ చైర్మన్ ఈ నెల 7వన మేన్నెని రాజనర్సింగరావు తల్లి హత్యకు గురై మరణించగా, వారి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం హత్య జరిగిన తీరుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాజుల అజయ్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోల్కొండ రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముమ్మడి స్వామి, అంతడుపుల జలంధర్, చిర్ర చింటూ, గోవికారి గౌతమ్ పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలన



కలెక్టర్ సత్యప్రసాద్

**ప్రజాపక్షం / ధర్మపురి :**జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలన జరపాలని యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. గోదావరి నది పరివాహక ప్రాంతాలైన ధర్మపురి, రాయపట్నం వద్ద శనివారం గోదావరి ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక సూచనలు చేశారు. విద్యుత్, రెవెన్యూ, పోలీస్, ఆర్అండ్‌బి, పంచాయితీ రాజ్, ఇరిగేషన్, ట్రాన్స్‌కో శాఖలను సమన్వయం చేసుకుంటూ వరద నష్టాలను అడ్డుకోవాలన్నారు. నాలాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాలు, వరదల వల్ల మనుషులకు, పశువులకు ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. అధికారులు హెడ్ క్వార్టర్‌ను వదిలి వెళ్లవద్దని, ఆలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి ఖాళీ చేయించి సురక్షిత కేంద్రాలకు తరలించాలని అన్నారు. ప్రాజెక్టులు, చెక్ డ్యాంల లీకేజిలను పసిగట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై విరిగిన చెట్లను తొలగించాలని, ప్రజలకు ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తహశీల్దార్ శ్రీనివాస్, ధర్మపురి సిఐ రాం నర్సింహ రెడ్డి, ఎస్సైలు ఉదయ్ కుమార్, రవీందర్, డిటీ సుమన్ ఉన్నారు.



## పశువుల సంతను తలపిస్తున్న
# మంథని ప్రధాన చౌరస్తా

- పశువుల సమస్యపై పట్టించుకోని మున్సిపాలిటీ కమిషనర్
- ప్రమాదాలకు బాధ్యులు మున్సిపాలిటీ అధికారులే

**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** ప్రజలు కట్టే పన్నులు మున్సిపాలిటీకి కావాలి కానీ ప్రజా సమస్యల పట్ల మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మంథని పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో ఎప్పుడు రద్దీగా

తరువాయి 2లో

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



# ఉత్తమ సేవలకు 'ప్రశంసా'

**ప్రజాపక్షం /కరీంనగర్:**79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన వేడుకల్లో విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రశంసా పురస్కారాలను అందుకున్న వారిలో శాతావాహన యూనివర్సిటి వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ యు.ఉమేష్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి బి. వెంకటేశ్వర్లు, జిల్లా ఫైర్ ఆఫీసర్ ఎం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి వి.శ్రీనివాస్ గౌడ్, ఫిషరీస్ అసిస్టెంట్ డైరెక్టర్ టి. విజయ భారతి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి. వీరారెడ్డి, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ చామనపల్లి రమేష్ ఉన్నారు. వీరితో పాటు వివిధ శాఖల్లో విధుల పట్ల ఉత్తమ ప్రతిభ కనబర్చిన మొత్తం 174 మంది అధికారులు, సిబ్బంది ప్రశంసా పత్రాలు అందుకున్నారు.



# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు










**ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో శనివారం శ్రీ కృష్ణా జన్మష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ కృష్ణ జన్మాష్టమిని పుర స్కరించుకుని మహిళలు తమ చిన్నారులతో కలిసి ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. తమ చిన్నారు లను కన్నయ్య, రాధా గోపికల వేషాధారణలతో అలం కరించి మురిసిపోయారు.

**ఎల్లారెడ్డిపేట:**మండలంలోని రాచర్ల గొల్లపల్లి శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు పెంజర్ల దేవయ్య సంఘ సభ్యులతో కలిసి భక్తి శ్రద్ధ లతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సంఘ ప్రధాన కార్యదర్శి పోన్నవేని రాజు, కోశాధికారి నాగ రాజు, సాగ శ్రీ నివాస్, నారాయణ, అలివేలు అంజ య్య, బాలయ్య, మల్లయ్య, దేవదాసు, మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

**ముత్తారం/మంథని :** ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధి గాంచిన మంథని పట్టణంలో శనివారం శ్రీకృష్ణ జన్మా ష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ రాధాకృష్ణ ఆలయం, శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి, శ్రీ కోదండ రామాలయంలో వేదమంతాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలు భక్తుల సందర్శ న తో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సంద ర్భంగా ప్రత్యేక పూజలు,ఆయనకు ఇష్టమైన నైవే ద్యాలు, పూజలు,అలంకరణతో ప్రత్యేక పూజలు నిర్వ హిస్తారు.

**కరీంనగర్‌సిటీ:** కరీంనగర్‌లోని శ్రీ సరస్వతి శిశుమం దిర్ ఉన్నత పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుక లను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గవిధ్యార్థులు శ్రీకృ ష్ణుడు, గోపికల వేషధారణలో అలరించి అందరినీ ఆకట్టుకున్నారు. ప్రిన్సిపాల్ సముద్రాల రాజమౌళి ప్రసంగిస్తూ శ్రీకృష్ణుడి పుట్టుపూర్వోత్తరాలు, ఆయన గొప్పతనం, అలాగే ఆయన చెప్పిన ఉపదేశాలు మన నిజ జీవితంలో ఎలా ఉపయోగపడతాయో విద్యార్థు లకు వివరించారు. ఈ వేడుకలోస్కూల్ కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి డా.ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, తణుకు మహేష్, డా.చక్రవర్తుల రమ ణాచారి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డా.నాళ్ల సత్యవిద్యాసాగర్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ము కుందం, గట్టు రాంప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు పాల్గొన్నారు.

**చిగురుమామిడి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని డార్విన్ ఉన్నత పాఠశాలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పాఠశాలలోని శ్రీకృష్ణుని చిత్రపటా నికి పూలమాల వేసి కార్యక్రమాలను ప్రారంభించారు. వి ద్యార్థులు గోపికలు, కృష్ణుని వేషధారణతో పలువు రిని ఆకట్టుకున్నారు. సాంస్కృతి కార్యక్రమాలతో అల రించారు. పాఠశాల ఆవరణం బృందావనాన్ని తలపిం చింది. పాఠశాల కరెస్పాండెంట్ సమ్మిరెడ్డి మాట్లా డుతూ విధ్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అనంతరం విధ్యార్థు లను అభినందించి బహుమతులు అందజేశారు. కార్య క్రమంలో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, విధ్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

**మల్యాల :** మల్యాల మండలం లో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గ్రా మాల్లో ప్రధాన కూడళ్ళ లో యువజన సంఘాల ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమం లో యువకులు ఉత్సహంగా పాల్గొని జై కృష్ణ,కృష్ణ అనుకుంటూ ఉట్లు కొట్టారు.ఈ కార్యక్రమాన్ని చూడ దానికి పెద్ద ఎత్తున ప్రజలు,మహిళలు తరలి వచ్చారు.

# అనుమనాస్పదంగా గుడిసెకు నిప్పంటుకొని దగ్ధం

## రెండు లక్షల ఆస్తి నష్టం




**ప్రజాపక్షం/ ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో అనుమానస్పదంగా ఒక గుడిసెకు(పశువుల కొట్టం) కి నిప్పు అంటుకొని పూర్తిగా కాలిపోయిన సంఘటన శనివారం ఇప్పలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. అయితే ఆ పశువుల కొట్టం యజమానికి నచ్చని వారే ఈ పనికి పోనుకున్నారా..? అనే అనుమానం కూడా కలుగుతుంది.! ముత్తారం మండలం ఇప్పలపల్లి గ్రామంలో తాని మొగిలి కి చెందిన పశువుల కొట్టానికి అనుమనస్పదంగా నిప్పు అనుకొని ఒక సారిగా మంటలు చేరేగాయి. వెంటనే గ్రామస్తులు ఫైర్ స్టేషన్ కి సమాచారం అందిం చగా వెంటనే అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు అనంతరం అగ్నిమా పక శాఖ సిబ్బంది తెలిపిన వివరాల మేరకు శనివారం ఉదయం నాలుగు గంటలకు తమకు సమాచారం అందివ్వగా వెంటనే అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బంది సంఘ టనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో వ్యవసాయ పనిముట్లు, కర్ర, ట్రాక్టర్ టైర్లు, నూతన ఇంటికి బిగించవలసిన తలు పులు పూర్తిగా కాలిపోయాయని తెలిపారు.కాలిపోయిన వస్తువుల వాటి విలువ సుమారు రెండు లక్షల వరకు ఉంటుందని అన్నారు. సకాలంలో స్పందించి మంట లను అదుపులోకి తీసుకువచ్చిన ఫైర్ సిబ్బందికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# రూ.3428.46 కోట్లతో 66 శాఖలతో గాయత్రి బ్యాంక్ సేవలు

## త్వరలో మరో 15 శాఖలు ఏర్పాటు..




**ప్రజాపక్షం/జగిత్యాల:** రూ.3428.46 కోట్ల వ్యాపా రంతో 66 శాఖలతో అభివృద్ధి పథంలో గాయత్రి బ్యాంకు ఉందని బ్యాంకు ఉపాధ్యక్షుడు సోమిశెట్టి రవి కుమార్ అన్నారు. శనివారం జరిగిన గాయత్రి కోఆప రేటివ్ అర్బన్ బ్యాంక్ సర్వసభ్య సమావేశంలో రవికు మార్ మాట్లాడుతూ బ్యాంకు స్థాపించిన 25 సంవత్స రాల కాలంలో 7 లక్షల 88 వేల మంది వినియోగదా రులను కలిగి 3428.46 కోట్ల వ్యాపారంతో మల్టీ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంకుగా అవతరించిందని తెలిపారు. బ్యాంక్ అభివృద్ధికి కారణమైన బ్యాంకు ఖాతాదారు లకు, సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 201 బ్యాంకింగ్ కరస్పాండెంట్ ని నియమించి వినియోగదా రుల చెంతకు బ్యాంకు సేవలను తీసుకొని వచ్చామని వివరించారు. 202425 ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ రూ.26 కోట్ల 7 లక్షల నికర లాభాన్ని నమోదు చేసు కొని స్టాటుటరీ ఆడిటర్లచే ఏ క్లాస్ బ్యాంక్‌గా వర్గీకరిం చబడ్డామని తెలిపారు. బాంయకు ముఖ్య కార్యనిర్వహ ణధికారి వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ గతచిని 25 సంవత్సర కాలంలో తమదైన శైలిలో వినియోగదారు లకు అనుకూలమైన వేళలో పారదర్శకమైన సత్వర సేవలందిస్తు మార్చి నాటికి బ్యాంకు డిపాజిట్లలో 21.30 శాతం వృద్ధి సాధించి 1790 కోట్ల 37 లక్షల డిపాజిట్లను కలిగి ఉందన్నారు. బ్యాంకు ఖాతాదారుల సేవే లక్ష్యంగా ఏఈపిఎస్ యుపిఐ, మొబైల్ బ్యాంకింగ్, టోల్‌ఫ్రీ, బ్యాంకింగ్, ఐయంపిఎస్ వంటి సేవలను అందిస్తున్నామన్నారు. తమ వంతు సామా జిక బాధ్యతగా బ్యాంకు సేవింగ్ ఖాతాపై 1 లక్షల రూపాయాల ప్రమాద భీమాసౌకర్యాన్ని అందించడం జరుగుతుందని, ఇట్టి స్కీమ్ ద్వారా ఇప్పటివరకు ప్రమాదవశాత్తు మరణించిన 566 మంది ఖాతాదా రుల కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున ఆస రాగా నిలవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ప్రమాదవశాత్తు మరణించిన గాయత్రి నిర్బయ సేవింగ్ ఖాతాదారులైన కొలపాక దినేష్, నాగుల భరత్ యొక్క కుటుంబసభ్యులకు ఒకొక్కరికి 1 లక్ష రూపాయల చొప్పున ప్రమాదభీమా చెక్కులను అందించారు. ఈ సమావేశంలో డైరెక్టర్ బి.మల్లేశం, జె.ప్రసాద్, ఆర్.సాంబమూర్తి, వాసాల శ్రీనివాస్, జె.రాజమౌళి, ఆర్ సతీష్, బి.కరుణ, బి. పద్మజ, బి. విజయ్, గెల్లి దయాకర్ పాల్గొన్నారు

# పశువుల సంతను తలపిస్తున్న మంథని ప్రధాన చౌరస్తా

(మొదటి పేజీ తరువాయి)



ఉండే ప్రాంతంలో పదుల సంఖ్యలో నడి రోడ్డు పైనే పశువులు సేద తీస్తున్న పట్టించుకోకపోవడంవల్ల ఘోరమైన ప్రమాదాలు సంభవి స్తున్నాయి. ఉదయం నుండి రాత్రి వరకు వాహనాలు, ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఈ ప్రధాన చౌరస్తా వద్దే కా కుండా పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో పశువుల సంచరిస్తూ ప్రమా దాలకు గురి చేస్తున్నాయి. ఈ విషయమై మంథని మున్సిపాలిటీ యంత్రాంగం జవాబుదారీతనం వహించాల్సి వస్తుందని ప్రమాదా లకు గురైన బాధితులు, బాధిత కుటుంబాలు ఆరోపిస్తున్నారు. ఎక్క డ చూసినాపశువుల సంతాను తలపిస్తుంది. అసలు ఈ ఆవుల మం దులు ఎవరివి? వీటికి యజమానులు ఎవరు.? వీటి పోషణ ఎవరు చూసుకుంటున్నారు? అని మున్సిపల్ యంత్రంగానికి ఆరా తీయా ల్సి ఉండగా వారు నిమ్మకు నీరు ఎత్తైనట్టు వ్యవహరిస్తున్నారని ఆరో పణలు ఉన్నాయి. ఈ సమస్య మంథని ప్రజలకు అంతుచిక్కని సమ స్యగా తయారైంది. ఎన్నిసార్లు ఈ పశువుల సమస్యపై పత్రికల్లో ఎన్ని కథనాలు వచ్చినా సంబంధిత అధికారులు పట్టించుకోకపో వడం వారి నిర్లక్ష్యానికి దర్పణం పడుతుంది. మున్సిపల్ యంత్రాం గం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. అసలు ఆవులు వారి యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత మున్సి పల్ అధికారుల పైనే ఉంది. మంథనిలో ఎక్కడ చూసినా దారి పొడ వునా వందల సంఖ్యలో పశువుల సంచారం కనబడుతోంది. ఈ సమస్య వల్ల ప్రమాదాలు జరిగి ఎందరో అసువులు బాశారు. అలాగే గంగాపురి ప్రాంతంలో పాపం ఏమీ తెలియని మూగజీవుల పై లారీ దూసుకుపోవడంతో ఒకే సంఘటనలో ఆరు ఆవుల ప్రా ణాలు పోయిన సంఘటన అందరినీ కలిసి వేసింది. అలాగే ఆసుప త్రుల ప్రాంతాల్లో వాడిన ఇంజక్షన్లు మూగజీవుల నోటికి కుచ్చు కున్న సంఘటనలు చూపరులకంటకు కన్నీరు పెట్టించాయి. ఇంత జరిగినా ఆవుల యజమానులు వాటిని రోడ్లపై వదులుతూ పాప మూటగట్టుకుంటున్నారని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించాలంటే మున్సిపల్ అధికా రులు కఠినంగా వ్యవహరించాలి. అలాగే పశువుల యజమానులపై చట్టపరమైన కేసులు పెట్టే ప్రయత్నం చేయాలి. అప్పుడే ఈ సమ స్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ప్రజలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యకు పరిష్కారం మార్గం మంథని మున్సిపాలిటీ కమిషనర్ తీసుకోకపోవడం శోషనీయం.

# ఘనంగా అటల్ బిహారీ వాజ్‌పేయ్ వర్ధంతి వేడుకలు

**ప్రజాపక్షం/జమ్మికుంట:**జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు అటల్ బిహారీ వాజ్‌పేయ్ వర్దంతి సంధర్భంగా జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఆద్వర్యంలో శనివారం ఆయన చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా కొల కాని రాజు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయ్ దేశ రాజకీ యాల్లో అజాత శత్రువుగా పేరు తెచ్చుకున్న మహానాయుడని కొని యాడారు. కవి,వక్తగా తన వ్యాసాలు, ఉపన్యాసాలతో అధికార, విపక్షాల నేతలను సైతం మంత్రముగ్దులను చేసేవారన్నారు. 1996లో మొదటిసారిగా ప్రధానిగా కేవలం 13 రోజులు మాత్రమే ఉన్నారని, ఆ తర్వాత 1998లో సంకీర్ణ ప్రభుత్వంలో ఏర్పడిన సంక్షోభంలో ఒక ఓటుతో ప్రభుత్వం పడిపోయినప్పటికీ ఏ ఎంపి లను అధికార కాంక్షతో కొనుగోలు చేయకుండా మళ్లీ ఎన్నికలకు వెళ్లారని, అలాంటి నేతలు చాలా అరుదుగా ఉంటారని కొనియా డారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, పొనగంటి రవి, ఉడు గుల మహేందర్, మురికి మహేష్, కాసర్ల రాములు, సందా మహేందర్, సిరియాల విజయ్‌లు పాల్గొన్నారు.



# సెల్‌ఫోన్ల రికవరీలో సిఇఐఆర్ పోర్టల్ ఎంతో కీలకం: ఎస్ఐ

**ప్రజాపక్షం/వాంకిడి :**చోరికీ గురైనా, పోగొట్టుకున్న సెల్‌పోన్ల రికవరి చేయడంలో (సిఈఐఆర్) సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ పోర్టల్ ఎంతో కీలకమని దీనిని ఉపయోగించి పోయిన మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి గుర్తించవచ్చని వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ అన్నారు. శనివారం వాంకిడి పోలీస్ పరిధిలో పోగొట్టుకున్న రెండు సెల్‌ఫోన్లను రికవరి చేసి బాధితులకు అప్పగించినట్లు తెలిపారు. మొబైల్ పోయినా వెంటనే సిఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేస్తే స్పందించి దానిని ట్రాక్ చేసి గుర్తించడం జరుగుతుందని తెలిపారు. వాంకిడి మండలం కిరిడికు చెందిన సండే భీమ్రావు, వడ్డే మధులకు ఫోన్లు పోవడంతో వాంకిడి పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ట్రేస్ చేసి బాధితులకు అప్పగించడం జరిగిందని తెలిపారు. మొబైల్ ట్రేష్ చేయుటలో ప్రతిభ కనబర్చిన పోలీస్ కానిస్టేబుల్ నయీమ్‌ను ఈ సందర్భంగా ఎస్ఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

# పండ్ల పంపిణీ..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్,ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి శ్రీ అరవింద్ కేజ్రీవాల్ జన్మదినాన్ని పురస్కరించుకుని,నిర్మల్ జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ అధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని సాగర్ కాలనీలో ఉన్న వృద్ధాశ్రమంలో శనివారం వృద్ధులకు పండ్ల ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హైదర్ స్వయంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కేజ్రీవాల్ ఢిలీలో విద్య,వైద్య ం,విద్యుత్,నీటి సరఫరా వంటి రంగాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు దేశంలోనే ఢిల్లీ మోడల్ గా గుర్తింపు పొందాయని కొనియాడారు.అవినీతి నిర్మూలన,జవాబుదారీతనం ,పారదర్శకతతో కూడిన పాలన అందించడంలో కేజ్రీవాల్ కృషి అభినందనీయమని పేర్కొన్నారు.ప్రజల అవసరాలకు తగినట్లు స్పందించే ప్రభుత్వాన్ని అందించడమే ఆయన గొప్పతనమని హైదర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అబ్దుల్ సాధిక్, సి.హెచ్.వినోద్,పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కాల్వ నర్సింహుడి ఆలయానికి పోటెత్తిన భక్తులు

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :**నిర్మల్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ కాల్వ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం శనివారం రోజున భక్తులతో పోటెత్తింది.వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు ఉదయం నుంచే బారులు తీరారు.శ్రావణ శనివారం అందులో శ్రీకృష్ణ జన్మాష్టమి కవాడంతో ఆలయ ప్రాంగణం స్వామివారి నామస్మరణతో మార్మోగింది.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ చైర్మన్ అంగూర్ మహేందర్ ధర్మకర్తల మండలి తగు ఏర్పాట్లు చేసింది.నిర్మల్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి ఆదుముల్ల గంగాధర మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు.ఆలయంలో భక్తుల రద్దీని ఉద్దేశించి దిలావర్పూర్ ఎస్సై రవీందర్ బందోబస్తు కల్పించారు.

# రోడ్డుకు మరమ్మతులు వెంటనే చేపట్టాలి



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :**కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని అందవెల్లి భట్టుపల్లి రోడ్డకు వెంటనే మరమ్మతులు చేయించాలని గ్రామస్థులు శనివారం రోడ్డుపై ముళ్ల కంపలు వేశారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు అందవెల్లి నుండి భట్టుపల్లి వరకు ఉన్న రహదారి పూర్తిగా పాడైపోయి బురదయమంగా మారి రాకపోకలకు తీవ్ర అంతరా యం ఏర్పడతుందని, తరచూ సమస్యను అ ధికారుల దృష్టికి తీసుకెళ్లినా నామాత్రపు హా మీలు ఇవ్వడం తప్పా పరిమితమై పనులు చేయకపోవడ ంతో ఆగ్రహించిన గ్రామస్థులు అధికారులు, ప్రజా ప్రతినిధులు రోడ్డకు తక్ష ణమే మరమ్మతులు చేయించాలని డి మాండ్ చేస్తూ రోడ్డుపై ముళ్లకంపలు వేసి రాకపోకలు నిలిపివేశారు. విషయం తెలుసుకున్న కాగజ్‌నగర్ ఎంపీడీఓ కో టప్రసాద్ ఘటన స్థలానికి చేరుకుని విషయాన్ని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్‌ల కు, పోలీసులకు చరవాణి ద్వారా తెలిపారు. వెంటనే కాగజ్‌నగర్ రూరల్ సీఐ కుమారస్వామి , టౌన్ సిఐ ప్రేమ్‌కుమార్, త హసీల్దార్ మధుకర్ అక్కడికి చేరుకున్నారు. స్థానిక ంగా అ ందుబాటులో ఉన్న జేసిబి సహాయంతో ముళ్లపొదల ను తొ లగించి రోడ్డుపై ఉన్న బురదను బ్లేడ్ల సహాయంలో తొలగించి రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తు చేయించారు.

# పాఠశాల సెలవు రోజుల్లో బస్సులు నడపండి

**ప్రజాపక్షం/మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని వివిధ గ్రామాలకు ఆర్టీసీ బస్సులు ప్రతిరోజు రావడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం నుంచి ఆర్టీసీ అధికారులు గ్రామాలకు ప్లె ఆర్డినరీ బస్సులను పాఠశాలలు, కళాశాలలు పని చేస్తున్న రోజులలో మాత్రమే ఆర్టీసీ అధికారులు ఆర్డినరి బస్సులు నడుపుతున్నారని పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ఉన్న రోజుల్లో మాత్రం ఆయా పల్లెలకు వెళ్లే ఆర్టీసీ బస్సులను అధికారులు నడపడం లేదన్నారు. దీంతో పల్లెలోని ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతుందని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వం అనుసరిస్తున్న పద్దతులనే ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే పద్ధతులను పాటిస్తూ పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ఉన్న రోజుల్లో అన్ని గ్రామాలకు బస్సులు నడపడం లేదని, దీంతో ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతుందని, దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో గ్రామాల్లోని ప్రజలు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించవల్సి వస్తుందని మండలంలో ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం, ఆర్టీసీ అధికారులు ప్రజల ఇబ్బందులను తీర్చేందుకు అన్ని గ్రామాలకు అన్నీ రోజుల్లో బస్సులను నడిపించాలని ప్రజలు కోరుతున్నారు.

# సీజన్‌లో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తత: ఎంపిడిఒ



**ప్రజాపక్షం / ఆర్మూర్ :**మండలంలో భారీగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్మూర్ ఎంపిడివో శివాజీ సూచించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నిన్న అర్ధరాత్రి నుండి వర్షాలు కురుస్తున్నందున ఎవరు కూడా చెరువులు, వాగులు, వంకలు, నదుల వద్దకు వెళ్ళవద్దని విజ్ఞప్తి చేశారు. వర్షాల వల్ల ప్రజలకు ఏదైనా ఇబ్బంది ఉంటే కంట్రోల్ రూం ద్వారా సమాచారం ఇవ్వాలన్నారు. విద్యుత్ స్తంబాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలని తెలిపారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు ప్రయాణాలు ముందు జాగ్రత్తలో భాగంగా వాయిదా వేసుకోవాలని సీజన్‌లో వచ్చే వ్యాధుల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని సంబంధిత ఆరోగ్యసిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు.

# జాన్కంపేట్ అష్టముఖీ కొనేరుకు పోటెత్తిన భక్తులు

**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న అష్టముఖి కోనేరుకు శనివారం ప్రత్యేక పూజలు, పుణ్య స్నానాల కోసం భక్తులు పోటెత్తారు. శనివారం అష్టమితో కూడిన పవిత్ర దినం కావడంతో తమ పాపాలు తొలగి పుణ్యం లభిస్తుందని నమ్మకంతో వందలాది మంది భక్తులు కోనేరులో స్నానాలు ఆచరించారు. జాన్కంపేట్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ఒక పురాతన క్షేత్రం, ఇక్కడున్న అష్టముఖీ కోనేరు విశిష్టమైనది. శనివారం తో కూడిన అష్టమి లేదా అమావాస్య రోజున ఈ కోనేరులో స్నానమాచరిస్తే సర్వ పాపాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ నమ్మకంతోనే, శనివారం ఉదయం నుంచి వర్షం కురుస్తున్నప్పటికీ భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కోనేరు ఎనిమిది దిక్కులకు నవ ధాన్యాలను సమర్పించి, తమ మొక్కులను చెల్లించుకున్నారు. పుణ్య స్నానాలు పూర్తయిన అనంతరం భక్తులు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, తమ మొక్కలు తీర్చుకున్నారు. అలాగే భక్తులు ఆలయ ప్రాంగణంలో సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

## కందకుర్తి అంతరాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద పోలీసుల తనిఖీ

**ప్రజాపక్షం/ఎడపల్లి:**రెంజల్ మండలంలోని కందకుర్తి అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టు వద్ద రెంజల్ పోలీసులు శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ తనిఖీలో సరైన ధ్రువ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు లేని వాహనాలకు మోటార్ వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి జరిమానా విధించడం జరిగిందని ఎస్ఐ చంద్ర మోహన్ తెలిపారు. అలాగే గోదావరి నది ఉదృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో నది ప్రవాహాన్ని చూసేందుకు జనాలు అధికంగా విచ్చేస్తున్నారని, వారి భద్రత దృష్టిలో ఉంచుకొని జనాలు ఆగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే మహారాష్ట్ర నుంచి తెలంగాణకు చీఫ్ లిక్కర్, గంజాయి అక్రమ రవాణా జరగకుండా ఉండేందుకు ఆర్టీసీ బస్సులను సైతం తనిఖీ నిర్వహించడం జరిగిందని ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.

## గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం

**ప్రజాపక్షం/నిజాంసాగర్:**నిజాంసాగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వినాయక నవరాత్రులను పురస్కరించుకుని ఏర్పాటు చేయనున్న వినాయక మంటప కమిటీ సభ్యులతో ఎస్సై శివకుమార్ శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సమావేశంలో మాట్లాడుతూ వినాయక నవరాత్రులు సమీపించిన దృష్ట్యా మంటపాల వద్ద ఎలాంటి అల్లర్లు, గొడవలు జరగకుండ కమిటీ సభ్యులు భాధ్యత వహించాలని సూచించారు. అదేవిధంగా మంటపాల వివరాలను పోలీస్‌స్టేషన్‌లో సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంటపాల కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్‌లో కలెక్టర్ పర్యటన



**ప్రజాపక్షం/బోధన్:**రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. శనివారం బోధన్ పట్టణంలోని పలు వార్డులలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో కలిసి జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి పర్యటించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మరో రాగల 24గంటలు భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిక మేరకు ప్రజలందరూ సురక్షితంగా ఉండాలన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని అన్నారు. ప్రజలకు అవసరమైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.

# ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థులకు సన్మానం

**ప్రజాపక్షం/బోధన్:**బోధన్ మండలం అమ్దాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అంకిత, శ్రీజ, ప్రజ్వ లు త్రిబుల్ ఐటీ ప్రవేశాలకు ఉత్తీర్ణత సాధించి సీటు సాధించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలేవర్ ప్రభాకర్ రూ. 3వేలు, పిఏసిఎస్ సీఈవో రాజేశ్వర్ రూ. 4వేలు, విశ్రాంత ఉపాధ్యాయుడు ఖలీల్ రూ. 7వేలు నగదు పురస్కారాన్ని విద్యార్థినులకు అందచేశారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు సంయుక్తంగా విద్యార్థినులకు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పోరెడ్డి గంగాధర్, పల్లెన్న, ప్రభాకర్, రూమ్మాజీ, రాజు, సాయన్న, అశోక్, సాయి, వెంకటేష్, సాయిలు, సంతు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐచర్ వాహనాన్ని ఎత్తుకెళ్లిన దుండగులు

**ప్రజాపక్షం/ఆర్మూర్ :**మండలంలోని పల్లె (హరిపూర్) గ్రామంలోని రామాలయం గుడి వద్ద ఎప్పటిలాగే పార్కు చేసిన ఐచర్‌ను ఏపి 25 ఎక్స్ 1522 నెంబరు గల వాహనాన్ని శుక్రవారం తెల్లవారుజామున గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లినట్టు యజమాని దుర్కి వినోద్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఏకంగా ఐచర్ వాహనాన్నే ఎత్తుకెళ్లడంతో ఒక్కసారిగా స్థానికులు షాక్‌కు గురయ్యారు.

# కాగజ్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీచేసిన ఎస్‌పి



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ :**కాగజ్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను శనివారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్‌పి కాంతిలాల్ పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్టేషన్ రికార్డులు పెండింగ్ కేసుల ప్రగతి సిపి కెమెరాల పర్యవేక్షణ, ఆయుధాల భద్రత, స్టేషన్ పరిశుభ్రత వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, అసాంఘీక కార్యకలాపాలు చేపట్టే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. గ్రామ స్థాలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు మరింత అందుబాటులో ఉండాలని సూచించారు. ఎస్‌పి వెంట కాగజ్‌నగర్ డిఎస్పి రామానుజం, సిఐ ప్రేమ్‌కుమార్, ఎస్ఐలు ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం

## కాంగ్రెస్ మండల ఇన్‌చార్జి పుల్ల రామకృష్ణ



**ప్రజాపక్షం/చిగురుమామిడి:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని పటిష్టపరిచి అన్ని స్థానాల్లో ప్రజాప్రాతినిధ్యాన్ని పెంచాలని కాంగ్రెస్ మండల ఇంచార్జి పుల్ల రామకృష్ణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. చిగురుమామిడి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం, రేషన్‌కార్డుల పంపినీ, సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక సంక్షేమ పథకాలతో సామాన్య ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. మరోవైపు మంత్రి పొన్నం ప్రభాకర్ పలు అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయలు వెచ్చించి నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రచారం చేస్తూ స్థానిక నాయకత్వం బలపడేలా పార్టీని మరింత పటిష్టం చేయాలన్నారు. ప్రజల్లో ఉన్న ఆదరాభిమానాలతో మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎదురులేని శక్తిగా ఎదిగిందన్నారు. కార్యకర్తలను సమన్వపరుస్తూ పార్టీ కార్యకలాపాలను కొనసాగించేందుకు మండల స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్టీరింగ్ కమిటీలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మాజీ జడ్పిటిసి గీకురు రవీందర్, డిసిసి ప్రధాన కార్యదర్శి చిట్టుమల్ల రవీందర్, డిసిసి అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు వంగర మల్లేశం, పిట్టల రజిత, పూదరి వేణు, గోపాల్, అందె సురేష్, బోయిని వంశీకృష్ణ, కానుగంటి సత్యనారాయణ రెడ్డి సభ్యులుగా ఉన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా మండల మహిళా అధ్యక్షురాలు పోలు స్వప్న,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్, సోషల్ మీడియా కన్వీనర్‌గా గట్టు ప్రశాంత్, కో కన్వీనర్లుగా బుర్ర శ్రీనివాస్, జిల్లెల్ల రమేష్, మిట్టపెల్లి ఆదర్శ్, మార్క రాజు, బోయిని ప్రశాంత్, బొడ్డు ప్రశాంత్‌లను నియామకం చేసినట్లు పేర్కొన్నారు.

## అత్యవసరమైతే తప్ప ఇళ్ళలో నుంచి బయటకు రావద్దు



**ప్రజాపక్షం / చందుర్తి :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చందుర్తి ఎస్సై జిల్లెల్ల రమేష్ సూచించారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ళలో నుండి బయటకు రావద్దని అన్నారు.విద్యుత్ మోటార్లు, వైర్లు, ఎలక్ట్రిక్ స్తంభాలకు దూరంగా ఉండాలని తెలిపారు. వ్యవసాయ క్షేత్రాల వద్దకు వెళ్ళే రైతులు మోటార్ స్టటర్లు తడి చేతులతో తాకవద్దని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాగులు, ఒర్రెలు ప్రవాహం ఎక్కువగా ఉన్న సమయం లో దాటడానికి ప్రయత్నించి ప్రాణాల మీదక తెచ్చుకోవద్దని సూచించారు.తడిసిన రోడ్ల పై వాహనాలు జారీ పడిపోయే అవకా శం ఉన్నందున వాహనదారులు పరిమిత వేగం తో నెమ్మదిగా గమ్య స్థానాలు చేరుకోవాలని సూచించారు.చిన్న పిల్లలు స్థానిక చెరువులు , కుంటలలోకి వెళ్ళకుండా జాగ్రత్త పడాలన్నారు.తడిచిన లేదా పాత ఇళ్ళలో ఉండరాదని, వర్షాలు తగ్గే వరకు బంధువులు లేదా తెలిసిన వారి ఇళ్ళలో ఉండాలని సూచించారు.ప్రజల సేవ కోసం పోలీసులు ప్రతి నిమిషం అందుబాటులో ఉంటారని, ఎలాంటి ఆపద సమయం లోనైనా డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వాలని కోరారు.వర్షాలు తగ్గే వరకు ప్రజలు తమ సూచనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**ప్రజా పక్షం/మల్యాల :** మల్యాల మండలం ముత్యం పేట గ్రామంలో శుక్రవారం ప్రమాద వశాత్తూ బావి లో పడి సంత లక్ష్మి అనే మహిళా రైతు మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా ఈ విషాధ ఘటన గురించి తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మేడి పెల్లి సత్యం శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానభూతిని తెలియ జేశాడు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి,మాజీ ఎంపిపి ఆది రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,మ్యాక లక్ష్మ ణ్,సంత ప్రకాష్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## 18న జిల్లాకు వస్తున్న రెజంగ్ల రజ్ కలశ యాత్ర



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ఈనెల 18న పెద్దపల్లిలో చేరుకుంటున్న రెజంగ్ల రజ్ కలశ యాత్రను విజయవంతం చేయాలని అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ అధ్యక్షతన యాదవ చారిటబుల్ ట్రస్ట్ కేంద్ర కార్యాలయంలో పత్రిక సమావేశంలో కోరారు. అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంధనవేణి రాజేందర్ యాదవ్, యాదవ చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు తమ్మడబోయిన ఓదెల యాదవ్ మాట్లాడుతూ జాతీయ కమిటీ దేశవ్యాప్తంగా రెజంగ్ల రజ్ కలశ యాత్ర ఏప్రిల్ 13న బీహార్లో ప్రారంభమై వివిధ రాష్ట్రాలలో కొనసాగిస్తూ ఈనెల 9న తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశించడం జరిగిందన్నారు. ఇట్టి యాత్ర 18న సోమవారం ఉదయం 10 గంటలకు పెద్దపల్లి జిల్లాలో ప్రవేశించి 11 గంటలకు పెద్దపల్లి జెండా చౌరస్తా నుండి యాత్రగా పెద్దపల్లి బస్టాండ్ వరకు కొనసాగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ చిలారపు పర్వతాలు యాదవ్, యువజన విభాగం మాజీ జిల్లా అధ్యక్షుడు రాజం మహంత కృష్ణ యాదవ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు అట్ల సాగర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెత్తుల నాగరాజు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని లక్ష్మ ణ్ యాదవ్, జిల్లా కార్యదర్శి ధారవేణి పోచం యాదవ్, ఆసరి రాయమల్లు యాదవ్, లింగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుని ప్రతిమకు పూల మాల వేసి ప్రత్యేక పూజలు చేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినికి నగదు పురస్కారం



**ప్రజాపక్షం / వేములవాడ :** వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శరత్ కుమార్ శనివారం రోజున గత విద్యా సంవత్సరంలో కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని జోగం రేణు శ్రీ కి నగదు పురస్కారంతో సత్కరించారు. ఈ విద్యార్థిని ఎంపిసిలో 1000 మార్కులకు గాను 980 మార్కులు సాధించారు. తెలంగాణ ఈఏపిసిఈటి లో మంచి ర్యాంకు సాధించి సిఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో ప్రస్తుతం ఇంజనీరింగ్ చదువుతుంది. తెలంగాణ రాష్ట్ర బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ జాయింట్ సెక్రటరీ(అకాడెమిక్స్) వసుంధర ప్రత్యేకంగా ఒక వెయ్యి ఒక నూట పదహారు రూపాయలు పురస్కారాన్ని అందించారు. కళాశబూల అధ్యాపక బృందం అందరూ ప్రోత్సాహంగా 4000రూపాయలు ప్రోత్సాహంగా అందించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల డిఐఈవో శ్రీనివాస్, వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు శేఖర్, అంజయ్య, దేవయ్య, మహేందర్, రవీందర్, జై భారత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, గోపి, సంతోష్, అశోక్, వెంకటేశ్వర్లు, నరసింహ మూర్తి, మహిళా అధ్యాపకులు స్వప్న, అరుణ, లతా, మంగ జ్యోతి, కార్యాలయ సిబ్బంది సంధ్య, రాజు, లక్ష్మి తదితరులు అభినందించారు.

## పద్మశాలి సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల పరిధిలోని తాడికల్ గ్రామంలో శనివారం పద్మశాలి సంఘం నూతన కమిటీని సంఘం ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా జక్కని సత్యనారాయణ, పద్మశాలి సంఘం గ్రామ అధ్యక్షుడిగా ఒడ్నాల కోటేశ్వర్, ఉపాధ్యక్షులుగా దుస్సా శంకరయ్య, ప్రధాన కార్యదర్శిగా వడ్నాల శ్రీనివాస్, క్యాషియర్‌గా జక్కని రమేష్, సంయుక్త కార్యదర్శిగా ఆడెపు శ్రీనివాస్, సభ్యులుగా కూరపాటి మారుతి, శ్రీనివాస్, చంద్రమౌళి, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తనపై నమ్మకంతో గ్రామ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న కుల సంఘం సభ్యులందరికీ నూతన అధ్యక్షుడు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సంఘం అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు

### జగిత్యాల రూరల్ సిఐ సుధాకర్




**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జగిత్యాల రూరల్ మండలంలోని అనంతారం గ్రామంలో రొడ్డం వాగులో వరద ప్రవాహం పెరుగుతుందని వరద ప్రభావిత పరిస్థితులను జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్, ఎస్ఐ సదాకర్, ఇన్‌చార్జి ఎంఆర్ఓ అరుణ్ కుమార్ సంబధిత అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు ప్రధాన రహదారులపై వాగులు, వంతెనలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ మాట్లాడుతూ.. జగిత్యాల మండలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటున్నాము అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాము అని తెలిపారు. అలాగే వివిధ గ్రామాలకు అనుసంధానంగా ఉన్న కల్వర్లులు, బ్రిడ్జిలు నీటమునిగే ప్రమాదం ఉన్నందున వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా వాగులు, కాలువలు, కుంటలు దాటే ప్రయత్నం చేయకూడదు అన్నారు. అత్యవసర సహాయం కోసం ప్రజలు 100 నంబర్‌కు కాల్ చేయవచ్చు సిఐ అన్నారు. వారి వెంట పోలీసు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ముత్తారం :** రామగుండం ఎమ్మెల్యే మక్కన సింగ్ రాజ్ ఠాకూర్ జన్మదినం సందర్భం గా 8 ఇక్లైన్ కాలనీలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర పల్లి కి చెందిన సింగరేణి కార్మికుడు (డంపర్ ఆపరేటర్) సుంచు కుమార్ (కొమురయ్య) రక్తదానం చేశారు. కుమార్ మాట్లాడుతూ రామగుం డం ఎ మ్మెల్యే మక్తన్ సింగ్ ఠాకూర్ రామగుండం నియోజకవర్గం ఎంతగానో అభివృద్ధి చేస్తున్నాడని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసి రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి, అభివృద్ధి పథంలో నడిపించే నాయకుడని అన్నారు.

## రాష్ట్ర స్థాయి బేస్బాల్ పోటీలకు రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థి ఎంపిక



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ఈనెల 10వ తేదీన గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల మైదానంలో జిల్లా బేస్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఈనెల 16 నుండి 18 వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థి గంగాధరి రితేష్ ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు తిరుపతి తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సయీద్ అహ్మద్ మరియు ప్రధానోపాధ్యాయుడు హకీంఖాన్ విద్యార్థిని అభినందించారు.

## భారీ వర్షాలకు నష్టపోయిన బాధితులను ఆదుకోవాలి

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:**ఇటీవల జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంత ప్రజలు ఇంట్లోకి, పంట భూముల్లోకి నీరు చేరడంతో పేద రైతులు నష్టపోయారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్ శనివారం ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు కలిగిన నష్టాన్ని అధికారులు అంచనా వేసి బాధిత రైతులకు నష్టపరిహారం అందించే విధంగా జిల్లా అధికార యంత్రాంగం కృషిచేయాలని కోరారు. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా చాలా గ్రామాల్లో రోడ్డు మార్గాలు వర్షాలతో దెబ్బతిన్నాయని, దీనితో ప్రజలకు రాకపోకలు తీవ్ర అంతరాయం కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేసి ప్రజలకు రవాణా సౌకర్యం ఆటంకం కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు.

## భూ ఆరోపణలు నిరాధారం:బోడ్డు తిరుపతి

**ప్రజాపక్షం/ సిర్పూర్ (టి) :**''రమేష్‌బాబు చేస్తున్న ఆరోపణలకు ఆధారం లేదు'' అని బొడ్డు తిరుపతి స్పష్టం చేశారు. శనివారం సిర్పూర్ (టి) మండల గెస్ట్ హౌస్‌లో జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విష్ణుప్రసాద్, రమేష్‌బాబులకు కలిపి 6 ఎకరాలు 20 సెంట్ల భూమి ఉందని తెలిపారు. ఆ భూమిలో 3 ఎకరాలు 10 సెంట్లను విష్ణు ప్రసాద్ పేరుమీద రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నామని చెప్పారు. మరో 3 ఎకరాలు 10 సెంట్ల భూమిని రమేష్ బాబు అమ్ముతానని చెప్పడంతో అడ్వాన్సు ఇచ్చి కొనుగోలు చేసినట్లు వివరించారు. కాని రిజిస్ట్రేషన్ ఆలస్యం కావడంతో ప్రతీ పంట సీజన్‌లో కౌలుదారులను బెదిరిస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కేసులు పెడతామని, పాణహాని చేస్తామని చెబుతున్నది అబ్బద్ధమని, పోలీసులకు ఫిర్యాదు చేయడం కూడా అవసరం లేదని బొడ్డు తిరుపతి పేర్కొన్నారు. నిజంగా డబ్బులు తీసుకోలేదని విష్ణు ప్రసాద్, రమేష్‌బాబు గుడిలో ప్రమాణం చేస్తే భూమిని తిరిగి ఇవ్వడానికి సిద్ధంగా ఉనానం. లేదంటే రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలి. కానీ లేనిపోని ఆరోపణలు చేస్తూ మమ్మల్నీ ఇబ్బంది పెట్టడం తగదు అని బొడ్డు తిరుపతి హెచ్చరించారు.

## కడెం వాగు వరదల్లో వ్యక్తి గల్లంతు..

**ప్రజాపక్షం/కడెం:**కడెం ప్రాజెక్టు దిగువ వరదల్లో చిక్కుకొని వ్యక్తి గల్లత్తు,కడెం మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన గంగాధర్ అనే వ్యక్తి కడెం ప్రాజెక్టు దిగువ భాగంలో ఉన్న వాగులోకి చేపలు పట్టడానికి వెళ్లి ఎగువ ప్రాంతంలో గేట్లు వదిలిన విషయం తెలియక వాగు మధ్యలోనే ఉండిపోయడు,వరద బడ్డిది క్షణక్షణానికి పెరగడంతో వాగు మధ్యన అలాగే ఉండి వరదల్లో చిక్కుకొని నీటి ఉద్ధృతికి కొట్టుకుపోవడం జరిగిందని,అక్కడ ఉన్న స్థానికులు తెలిపారు.ఈ విషయం తెలిసిన నీటిపారుదల శాఖ అధికారులు వర్షాలు అధికంగా పడి ప్రాజెక్ట్ కు వరద నీరు ఎక్కువగా వస్తుందని పదే పదే చెబుతున్న వినకుండా ఇలా చేపల వేటకు వెళ్లి ప్రాణాలా మీదికి తెచ్చుకోవద్దని,దివ ప్రాంతాల ప్రజలు అప్రమత్తమైనది పరివాహక ప్రాంతాల వైపుకు వెళ్లకూడదని తెలియజేశారు.

## భారీ వర్షాలకు పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు



**ప్రజాపక్షం/లక్షెట్టిపేట్:**శుక్రవారం రాత్రి నుంచి కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకు లక్షెట్టిపేట్ మండలంలోని పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వాగులు, వంకలు పొంగిపొర్లడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని అంకత్‌పల్లి, పోతపల్లి గ్రామాల మధ్య ఉన్న రోడ్డు, వంతెనపై నుంచి వరకు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. పోతపల్లి గ్రామ పంచాయతీ సిబ్బంది అప్రమత్తమై ప్రయాణికులను అడ్డుకున్నారు. ఇదే విధంగా కొత్త కొమ్ము కూడెం, పాత కొమ్ముగూడెం గ్రామాలకు వెళ్లే రహదారులు కూడా వరద నీటితో మూసుకుపోయాయి. మండలంలోని కొన్ని గ్రామాల్లో వరద నీరు ఇళ్లలోకి చేరడంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీస్, రెవెన్యూ శాఖలు అప్రమత్తమయ్యాయి. వాగులు, వంకల వద్ద సిబ్బందని ఏర్పాటు చేసి ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రజలు అనవసరంగా బయటకు రావద్దని, అధికారులు సూచనలు పాటించాలని పోలీసులు కోరుతున్నారు.

## అధికారులకు పిఆర్‌పి చెల్లించాలి

**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ :**సింగరేణి అధికారులకు రావాల్సిన పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్ (పిఆర్పి) చెల్లించకపోవడం అన్యాయమని ఎఐటియూసి నాయకులు కె. వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, ఎస్కే బాజీ సైదా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు యాజమాన్యంలో కీలక భాగస్వాములని, వారికి ఆర్థిక భద్రత లభిస్తేనే ఉత్పత్తి లక్ష్యాలు సాధ్యమవుతాయని అన్నారు. కానీ ప్రభుత్వం, యాజమాన్యం నిర్లక్ష్యం వహించడం వల్ల అధికారులు పోరాట బాట పట్టారని విమర్శించారు. సింగరేణి ఇప్పటికే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటోందని, తెలంగాణ ప్రభుత్వానికి రూ. 40 వేల కోట్ల బకాయి ఉన్నప్పటికి ఆ సొమ్మును సంబంధం లేని పనులపై ఖర్చు చేస్తున్నారని తెలిపారు. అధికారుల హక్కులైన పిఆర్పి చెల్లింపును మాత్రం నిర్లక్ష్యం చేయడం అంగీకారయోగ్యం కాదని అన్నారు. ప్రభుత్వం నిజంగా నిరుద్యోగులకు సహాయం చేయాలనుకుంటే ప్రభుత్వ నిధులతో కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, సింగరేణి డబ్బును వేరే వారికి వినియోగించడం సరైంది కాదని ప్రశ్నించారు. తక్షణమే అధికారులకు పీఆర్పి చెల్లించాలని, లేకపోతే కార్మిక సంఘాలతో కలిసి భారీ ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.

## తెల్ల ప్లేట్‌పైనే డ్రైవింగ్ పాఠాలు




**ప్రజాపక్షం/ మంచిర్యాల :**డ్రైవింగ్ నేర్పే సంస్థలే నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయి. రవాణా శాఖ నిబంధనల ప్రకారం, డ్రైవింగ్ స్కూళ్లు కేవలం వాణిజ్య రిజిస్ట్రేషన్ (పసుపు రంగు నంబర్ ప్లేట్) ఉన్న వాహనాలతోనే శిక్షణ ఇవ్వాలి. కానీ పట్టణంలో పలు డ్రైవింగ్ స్కూళ్లు ఈ నియమాలను గాలికొదిలేసి ప్రైవేట్ రిజిస్ట్రేషన్ (తెల్ల నంబర్ ప్లేట్) కలిగిన వాహనాలతోనే శిక్షణ ఇస్తున్నట్లు ఆరోపణలు వెల్లవెత్తుతున్నాయి. అధికారుల కళ్ల ముందే ఈ అక్రమాలు యథేచ్ఛగా సాగుతున్నా వాటిపై చర్యలు తీసుకోవడంలో రవాణా శాఖ నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**రోడ్డుపై 'ఎల్' బోర్డుతో.. .**

మంచిర్యాల ఆర్టీవో కార్యాలయం పరిసరాల్లోనే ఒక డ్రైవింగ్ స్కూల్ కారు తెల్ల నంబర్ ప్లేట్‌తో రోడ్డుపై తిరుగుతూ కనిపించింది. ఆ వాహనంపై డ్రైవింగ్ స్కూల్ పేరు, ఫోన్ నంబర్లు, 'ఎల్' బోర్డు స్పష్టంగా ఉన్నాయి. ఇది మోటర్ వెహికల్ యాక్ట్ సెంట్రల్ మోటర్ వెహికల్ రూల్స్‌కు పూర్తి విర్ధుధం. నిబంధనల ప్రకారం ఇలాంటి వాహనాలను గుర్తిస్తే భారీ జరిమానా విధించడంతో పాటు వాహనాన్ని సీజ్ చేసే అధికారం రవాణా శాఖకు ఉంది. అయినప్పటికీ డ్రైవింగ్ స్కూళ్ల దందాపై నిఘా పూర్తిగా కరువైంది.

**ప్రమాదాలకు మార్గం...**

ప్రైవేట్ వాహనాలతో శిక్షణ ఇవ్వడం వల్ల డ్రైవింగ్ నేర్చుకునే వారి భద్రత ప్రశ్నార్థకంగా మారుతోంది. ఈ వాహనాలకు సాధారణంగా వాణిజ్య వాహనాలకు ఉండే భీమా, భద్రతా ప్రమాణాలు ఉండకపోవచ్చు. అంతేకాకుండా నిబంధనలు పాటించాల్సిన సంస్థలే ఇలా ఉల్లంఘిస్తే సాధారణ ప్రజలు చట్టాన్ని ఎలా గౌరవిస్తారని వాహనదారులు, ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రవాణా శాఖ అధికారులు తక్షణమే స్పందించి నిబంధనలు పాటించని డ్రైవింగ్ స్కూళ్లపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉఉంది. లేకపోతే ఈ తరహా నిర్లక్ష్యం భవిష్యత్తులో తీవ్ర ప్రమాదాలకు దారితీసే అవకాశం లేకపోలేదు.

## చైన్ స్నాచింగ్ కేసును 24 గంటల్లోనే ఛేదించిన పోలీసులు




**ప్రజాపక్షం/లోకేశ్వరం :**చాకయత్నంగా లోకేశ్వరం ఎస్సై అశోక్,సిబ్బంది 24 గంటల్లో పట్టుకున్న పోలీసులు ఈ నెల 14తేదిన మధ్యాహ్నం రెండున్నర గంటల ప్రాంతంలో వాస్తాపూర్ గ్రామానికి చెందిన మేకల యమున అనే మహిళ అబ్దుల్లాపూర్ రోడ్ పక్కన తన పశువులను మేపుతూ ఒంటరిగా కనబడగా ఆమే మెడలో నుంచి బంగారు గొలుసులు దొంగలించి బైక్ పై పారిపోయిన అష్ట గ్రామానికి చెందిన పిప్పెర విజయ్ అనే వ్యక్తిని సీసీ కెమెరాలలో రికార్డు అయినా సిసి ఫుటేజ్ ఆధారంగా కేసు నమోదు అయిన 24 గంటల్లోపే చేదించి నేరస్థుని పట్టుకోవడం జరిగింది.నేరస్థుని వద్ద నుండి రెండు తులాల బంగదదారు పుస్తెలతాడు,నేరం చేయడానికి ఉపయోగించినటువంటి మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకోవడం జరిగింది.ఇట్టి కేసులో చాకచక్యంగా వ్యవహరించి నేరస్తుని పట్టుకున్నటవంటి లోకేశ్వరం ఎస్సై జి.అశోక్‌ను,కానిస్టేబుల్స్ శ్రీనివాస్,సాయి ప్రశాంత్,లక్ష్మణ్‌లను నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల ఐపీఎస్,బైంసా సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ అవినాష్ కుమార్ ఐపిఎస్ ముధోల్ సీఐ జి.మల్లేష్ అభినందించడం జరిగింది.

## సీనియర్ సిటిజన్ కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/జన్నారం :**జన్నారం మండలం సీనియర్ సిటిజన్ మండల కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర ఉపాధ్యాయులు సీనియర్ సిటిజన్ పర్యవేక్షణలో ఎన్నిక నిర్వహించారు. జన్నారం మండల సీనియర్ సిటిజన్ అధ్యక్షుడిగా గోపి సత్యనారాయణ, ఉపాధ్యాక్షులుగా పిట్ట రాజారావు,వి. రామారావు, ప్రధాన కార్యదర్శిగా దుర్గం రాజలింగం, సహా యార్యదర్శిగా బి. గాబ్రియల్, కోశాధికారిగా యాడ పుల్లయ్య, కార్యవర్గ సభ్యులుగా మోటపలుకుల రాజలింగయ్య, కాసు లచ్చయ్య, పల్లె లచ్చన్న, కె. తిరుపతిరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంగం అధ్యక్షులు అడ్డుగురి భూమన్న, ప్రధాన కార్యదర్శి కస్తూరి నాగేశ్వర్, మూల భాస్కర్ రెడ్డి, గుర్రాల మురళి, తదితరులు పాల్గొన్నారు.

## జలమయంగాజన్నారం వీధులు



**ప్రజాపక్షం/జన్నారం :**జన్నారం మండల కేంద్రంలో శనివారం రోజున ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో జన్నారంలోని పొనకల్, శ్రీలంక కాలనీ, శ్రీరాంనగర్ కాలనీలోని రోడ్లపై వరద నీరు చేరింది. పట్టణంలో ప్రదాన రహదారి పై నుండి వరదనీరు ఏరుల పారుతుంది. సరైన డ్రైనేజి వ్యవస్థ లేకపోవడం వలన ప్రతీ సంవత్సరం ఇదే పరిస్థితి ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వాలు మారిన అధికారులు మారిన పట్టణ వాసులకు మాత్రం ఈ తిప్పలు తప్పట్లేవని సంబంధిత అధికారులు పట్టించుకుని డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వారసంతలో పొలాల పండుగ సందడి

**ప్రజాపక్షం/ సిర్పూర్ (టి):**సిర్పూర్ (టి) మండలంలో శనివారం వారసంతలో పోలాల పండుగ సందడి నెలకొంది. రైతులు అధిక సంఖ్యలో సంతకు తరలివచ్చి రకరకాల ఎడ్ల అలంకరణ వస్తువులు, ఎర్రగులాబా రంగుల కండువాలు, గంటలు, పూలదండలు, పింకాలు, రంగురంగుల తాడులు కొనుగోలు చేస్తున్న ఈ వస్తువులు ఎడ్లను అలంకరించేందుకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈనెల 23న పోలా లపండుగ సందర్భంగా ఎద్దులను అందంగా అలంకరించడం సంప్రదాయంగా కొనసాగుతుందడగా, ఈ ఏడాది సంతలో వస్తువుల విక్రయాలు మరింత ఉత్సాహంగా జరిగాయి. రైతులు కుటుంబ సభ్యులతో కలిసి కొనుగోళ్లు చేస్తూ సంత ప్రాంతం కిక్కిరిసి పోయింది.

## వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**ప్రజాపక్షం/తాండూర్:**భారీ వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో ప్జలు జాగ్రత్తగా ఉండాలని తాడూర్ ఎస్ఐ కిరణ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు పలు సూచనలు చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు, రైతులు లోతట్టు ప్రాంతాల్లో ప్రవహించే వాగులు, వంకలు చెరువుల వద్దకు ఎట్టి పరిస్థితుల్లో వెళ్లవద్దని, రైతులు తమ పంట పొలాల వద్ద స్తంభాలు, మోటర్ బావుల వద్ద జాగ్రత్తగా ఉండాలని వర్షం పడు సమయంలో చెట్ల కింద గాని, విద్యుత్ స్తంభాలను ముట్టడం గాని చేయవద్దని సూచించారు. ఏదైనా విపత్కర పరిస్థితులు ఎదరైతే ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అత్యవసర సహాయం కోసం డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు.

# సిఐ,ఎస్ఐకి ఘన సన్మానం

**ప్రజాపక్షం/ముధోల్ :**గత వారంలో ముధోల్ మండల కేంద్రంలో వరుసగా పశువులు దొంగతనమవడం అందరిని భయాందోళనకి గురిచేసింది.పోలీసులు నిరంతరంగా గస్తీ కాస్తున్న దొంగలు తప్పించుకుంటూ పశువులను దొంగలించి ఇతర ప్రాంతాలకు తరలిస్తూ వ్యాపారం చేసుకున్నారు.ప్రజల భయాందోళన,రక్షణను దృష్టిలో ఉంచుకుని పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టడంతో పశువుల దొంగతనం కేసును అతి తక్కువ సమయంలోనే చేధించడంతో ముధోల్ గ్రామ పెద్దలు స్థానిక సీఐ మల్లేష్,ఎస్సై పెర్సిస్ ను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.వారు చేస్తున్న ఉత్తమ సేవలకు గాను 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్,ఎస్పీ జానకి షర్మిల చేతుల ప్రతిభా పురస్కారాలను అందుకున్నారు.మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్ ముధోల్ రైతులు,గ్రామస్తుల తరపున పోలీసు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముధోల్ గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎల్లప్పుడూ పోలీస్ శాఖ తోడుగా ఉంటుంది



**ప్రజాపక్షం/తానూర్:**ప్రజలకు ఎల్లప్పుడూ పోలీస్ శాఖ తోడు ఉంటుందని ఏఎస్పీ అవినాష్ కుమార్ అన్నారు.మండలంలోని ఝరి(బి), గ్రామం సమీపంలో ఉన్న వాగు ఇటీవలే కురిసిన భారీ వర్షాల కారణంగా పొంగిపోయిన నేపథ్యంలో,శనివారం ఏఎస్పీ అవినాష్ కుమార్ సందర్శించి,స్థితిగతులను పరిశీలించి,ప్రజల రాకపోకలు,భద్రతను దృష్టిలో ఉంచుకొని,తాత్కాలికంగా వాగుకు ఇరు వైపుల,ఒక త్రాడు కట్టించి,అత్యవసర పరిస్థితిలో తాడు సాయంతో గ్రామస్తులు వెళ్లేందుకు ఏర్పాటు చేశారు.పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు పోలీస్ సిబ్బంది అక్కడ పెట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ..భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం తప్ప బయటకు రావద్దని సూచించారు.ప్రజల భద్రత మా ప్రధాన లక్ష్యం అని,అయన అన్నారు.ఆయన వెంట ముధోల్ సిఐ మలేష్,ఎస్ఐ ,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# అంజనాద్రిలో హనుమాన్ చాలీసా పారాయణం

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని బ్రాహ్మణపల్లి వద్ద జాతీయ రహదారి ప్రక్కన గల అంజనాద్రి క్షేత్రంలో శ్రావణ శనివారం పవిత్రరోజును పురస్కరించుకుని భక్తులు , ఆలయ ధర్మకర్త కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అంతకుముందు అంజనాద్రి క్షేత్రంలో కొలువైన ఆంజనేయస్వామికి ప రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి ప్రజలందరినీ సుభీక్షంగా చూడాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు దుర్గారెడ్డి, బి.కృష్ణమూర్తి, రమేష్‌గౌడ్, ఆనంద్ కుమార్, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశం, దేవేంధర్‌రెడ్డితో పాటు గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

# వరద ముంపు బెడద ప్రాంతాల్లో సబ్ కలెక్టర్ పర్యటన



**ప్రజాపక్షం/బైంసా :**బైంసా పట్టణంలో ఎలాంటి నష్టాలకు తావు లేకుండా అధికార యంత్రాంగం పటిష్ఠ చర్యలు చేపడుతోంది.సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్ రెవెన్యూ,మున్సిపల్,ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో కలిసి పలు ప్రాంతాల్లో విస్తృత పర్యటన చేపట్టారు.ముందుగా గడ్డెన్న వాగు ప్రాజెక్టుకు చేరుకుని అక్కడి పరిస్థితిపై ప్రాజెక్టు నిర్వాహణ అధికారులతో మాట్లాడారు.ప్రాజెక్టులోకి వరద నీటి చేరిక,సుద్దవాగులోకి నీటి విడుదల తదితర అంశాలపై చర్చించారు.అన్నీ వేళలా అప్రమత్తతో వ్యవహారించి ఎలాంటి ఆస్తి,ప్రాణ నష్టం జరుగకుండా చూడాలని సూచించారు.అక్కడి నుంచి మున్సిపల్ కమిషనర్ రాజేష్,తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ లతో కలిసి ముంపు బెడద పొంచి ఉన్న ప్రాంతమైన రాహుల్ నగర్‌లో పర్యటించారు.అక్కడి ప్రాంతంలో వర్షాల మూలంగా నిలుస్తున్న నీటిని ఎక్కడిక్కడ తరలిపోయేలా చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు సూచించారు.రోడ్లపై నీరు నిల్వ కుండా ఉండేలా చూడాలని ఆదేశించారు.ముంపు వాటిల్లకుండా ముందస్తు నష్ట నివారణ చర్యలు సత్వరంగా చేపట్టాలని పేర్కొన్నారు.అన్నీ శాఖల అధికారులు స్థానికంగా ఉంటూ వరదల వల్ల ఎలాంటి నష్టాలు వాటిల్లకుండా సమన్వయంతో వ్యవహారిస్తూ చర్యలు చేపట్టాలని సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్ వెల్లడించారు.

# రాబోయే రెండు రోజులు అతి భారీ వర్షాలు : ఎస్పి

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**జిల్లాలో గత రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుపస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ప్రజలను అప్రమత్తం చేశారు.రాబోయే రెండు రోజులు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు.శనివారం రోజు ఉదయం ఎస్పీ నిర్మల్ పట్టణ సమీపంలోని సిద్దాపూర్ వాగును సందర్శించి,వరద పరిస్థితిని సమీక్షించారు.ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు పోలీసు శాఖ తరపున తగిన ఏర్పాట్లు చేశామని ఆమె తెలిపారు.పాత ఇళ్లు,గుడిసెలు,శిథిలావస్థలో ఉన్న నివాసాల్లో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.నిర్మల్ రూరల్ పరిధిలోని కౌట్ల(కె) గ్రామంలో పది పురాతన ఇళ్లు కూలిపోయే స్థితిలో ఉన్నాయని పోలీసు అధికారులు ఎస్పీ దృష్టికి తీసుకురాగా,వెంటనే స్పందించిన ఆమె ఆ ఇళ్లలోని ప్రజలను గ్రామ పంచాయతీకి తరలించేలా చర్యలు తీసుకున్నారు.వర్షాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం పాటించాలని ఎస్పీ సూచించారు.వర్షానికి విద్యుత్ స్తంబాలు,వైర్లు లేదా గోడలను తాకవద్దని,ఇనుప రేకులతో ఉన్న ఇళ్లు,మట్టి గోడల ఇళ్లు లేదా వాగుల దగ్గర ఉండే ఇళ్లలో నివసించవద్దని తెలిపారు.రైతులు తడిసిన స్టార్టర్;ఫ్యూజ్ బాక్స్ లను తాకరాదని సూచించారు.చెరువులు,కుంటలు నిండి కట్టల తెగిపోయే ప్రమాదం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని,చిన్నపిల్లలు లేదా ఈత రానివారు చెరువులు,నదులలోకి వెళ్లవద్దని కోరారు.అలాగే వాహనదారులు నెమ్మదిగా ప్రయాణించాలని,వర్షం వల్ల రోడ్లపై ఏర్పడిన గుంతలు కనిపించకపోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా ఐపీఎస్,పట్టణ,రూరల్ ఇన్‌స్పెక్టర్లు,ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.ఎస్పీ ఆదేశాల మేరకు బ్లూ కోల్ట్,పెట్రో కార్ల సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నారు.అలాగే స్వర్ణ,కడెం ప్రాజెక్టుల పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,గొర్రెలు,పశువుల కాపరులు వాగులు,వంకల వైపు వెళ్లవద్దని ఎస్పీ సూచించారు.

# వర్షంలోనూ పారిశుద్ధ్య పనులు చేపట్టిన సిబ్బంది..



**ప్రజాపక్షం/ముధోల్ :**శనివారం తెల్లవారు జాము నుండి భారీ వర్షాలు కురుస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది గ్రామ స్వచ్ఛత కార్యక్రమాలను చేపట్టారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగొద్దని వారు ప్రజలకు నిరంతర సేవలు అందిస్తున్నారు.స్థానిక గ్రామ పంచాయతీ ఈఓ వారి వెంటే ఉంటూ పారిశుద్ధ్యసిబ్బందికి సలహాలు,సూచనలు అందిస్తున్నారు.వర్షాకాలం అవడం దోమల బెడద ఉండకుండా నీరు ఎక్కడా నిలుకుండా అందరికీ అవగాహన కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవలందించడానికి తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు.గ్రామ స్వచ్ఛతకై తాము,తమ సిబ్బంది అహర్నిశలు పాటుపడుతున్నామన్నారు.భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రమాదకార ప్రదేశాల వద్ద వెళ్ళొద్దని పేర్కొన్నారు.ఏమైనా సమస్యలుంటే తమను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించాన ఎమ్మెల్యే ధన్‌పాల్



**ప్రజాపక్షం/నిజామాబాద్ :**దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడు అటల్ బీహారి వాజ్‌పేయి అని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా వెల్లడించారు. బీజేపీ పార్టీ కార్యాలయంలో వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే ధన్‌పాల్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధులుగా, క్విట్ ఇండియా ఉద్యమంలో కీలకపాత్ర వహించిన వ్యక్తి భారతరత్న అటల్‌జీ దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడన్నారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మీ నారాయణ, మల్లేష్ యాదవ్, శంకర్, ప్రభాకర్, నాగరాజు, వీరేందర్, హరీష్‌రెడ్డి, శ్రీధర్, పవన్, చిరంజీవి, కిషోర్, భూమేష్, మురళి, హరీష్, వెంకట్రాములు, నరేష్‌గౌడ్ పాల్గొన్నారు.

# స్వర్ణ ప్రాజెక్టు 6 గేట్లు ఎత్తివేత..



**ప్రజాపక్షం/సారంగాపూర్ :**భారీగా కురుస్తున్న వర్షాలకు స్వర్ణ ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతున్నట్లు అధికారులు తెలిపారు .ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 1183 అడుగులు కాగా ప్రస్తుతం నీటి మట్టం 1182.9 అడుగులుగా ఉంది.18.200 క్యూసెక్కుల వరద ప్రాజెక్టులోకి చేరుతున్నట్లు తెలిపారు.6 గేట్లు ఎత్తి 29,300 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

# మలక్ చించోలి,వంజర్ గ్రామాల్లో కలెక్టర్ పర్యటన..



**ప్రజాపక్షం/సారంగాపూర్ :**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం స్వర్ణ ప్రాజెక్ట్ ని సందర్శించి అనంతరం మల్ చించోలి,వంజర్ గ్రామాలను సందర్శించారు.సమస్యను స్థానికులను అడిగి తెలుసుకున్నారు.వాగు ప్రవాహాలను పరిశీలించి,వరద నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులకు,ప్రజలకు సూచించారు.అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్,తహాశీల్దార్ శ్రీదేవి,ఎంపీడీవో లక్ష్మీ కాంత్,ఇతర ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# బాసర వరకు పలు రైళ్ళను పొడిగించాలి..

### ఎంపిగోడం నగేష్‌కు వినతిపత్ర అందిస్తోన్న మాజీ జెడ్‌పిటిసి నర్సాగౌడ్..

**ప్రజాపక్షం/ముధోల్:**ముధోల్ నియోజకవర్గంలో ప్రసిద్ధ పుణ్య క్షేత్రం అయిన బాసర వరకు పలు రైళ్ళను పొడిగించాలని కోరుతూ మాజీజెట్పిటిసిలక్ష్మి నర్సాగౌడ్ శనివారం ఎంపి గోడం నగేష్ కి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని రైళ్లు,పక్కనున్న ధర్మాబాద్,నిజామాబాద్ స్టేషన్ వరకు ఉండి బాసర వరకు రావడం లేదు.అదేవిధంగా మరికొన్ని రైళ్లు బాసర స్టేషన్ లో స్టాప్ లేకపోవడంతో ఇక్కడ ఆగకుండా వెళ్లిపోతున్నాయి.ఇక్కడ రైళ్లు పొడిగేస్తే నియోజకవర్గంలోని అనేక గ్రామాల ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు.ముధోల్ నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం ఇక్కడ పలు రైళ్లు పొడిగించడంతో పాలు,రైళ్లు ఆగేలా సంబంధిత శాఖ మంత్రి,అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ముద్గల్ గ్రామ మాజీ సర్పంచ్ రామచందర్ భాలేరావు,నియోజకవర్గ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాపన్నగౌడ్ 375వ జయంతి వారోత్సవాలు

### మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడు అరుణ్‌గౌడ్

**ప్రజాపక్షం/నిజామాబాద్ :**ఈనెల 18 నుండి 25 వరకు గ్రామగ్రామాన అన్ని వర్గాలు ప్రజలను కలుపుకుని జయప్రదం చేయాలని జిల్లా గౌడ సోదరులందరికి పిలుపునిస్తున్నామని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు కోటగిరి అరుణ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. వ్యక్తిగా కాకుండా బహుజన శక్తిగా ఎదిగిన ధీశాలి, దేశం మొట్టమొదటి దళిత బహుజన విప్లవవీరుడు, బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికార సాధన మార్గాన్ని సూచించి మొగలుల పాలకుల మెడలు వంచి పన్నులను రద్దు చేసిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375వ జయంతి వారోత్సవాలను జిల్లావ్యాప్తంగా జయప్రదం చేయాలని కోరారు.

# హనుమకొండలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి



ప్రజాపక్షం /వరంగల్ : మధ్య భారతంలో ఆపరేషన్ కగార్ ను ఆపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీన హనుమకొండ లోని అంబేద్కర్ భవన్లో జరుగు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని వేదిక భాగస్వామ్య పక్షాల నాయకులు అన్నారు. ఖిలా వరంగల్ పడమరకోట అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్ శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు మాట్లాడుతూ ఈ సదస్సు ఉదయం పది గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని పౌర హక్కుల సంఘం, రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ అధ్యక్షత వహిస్తారని, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, హనుమకొండ ఎమ్మెల్యే న్యాయని రాజేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దాస్య వినయ భాస్కర్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు జేవి చలపతిరావు, ప్రొఫెసర్ హర గోపాల్ ,డి. నరసింహారెడ్డి.,పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ నారాయణరావు తదితరులు మాట్లాడుతారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ ,మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు, పిడిఎం జిల్లా అధ్యక్షులు గుడికందుల క్రాంతి, సి ఎల్ సి జిల్లా నాయకులు కాంపల్లి ప్రవీణ్ ,టిడిఎఫ్ నాయకులు పోరిక ఉదయ్ సింగ్ లు మాట్లాడుతూ మధ్య భారతంలో అమలు చేస్తున్న ఆపరేషన్, కగార్ ను ఆపివేయాలని 1996 పీసా చట్టం , 2006 అటవీ హక్కుల చట్టం ను అమలు చేయాలని మావోయిస్టులు ఆదివాసులపై జరుగుతున్న హత్యాకాండను ఆపివేయాలని బస్టర్ లో ఏర్పాటు చేసిన సాయుధ పోలీస్ క్యాంపులను ఎత్తివేయాలని ఉద్యమకారుల ఆదివాసుల జీవించే హక్కును రక్షించాలని కేంద్రం కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టులతో చర్చలు జరపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు పాలకుర్తి సత్యనారాయణ, అరుణోదయ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నలిగంటి విజయ్ పాల్ ,ఏఐఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు భైరబోయిన ఐలయ్య, పి వై ఎల్ జిల్లా నాయకులు గంద్రతి హరిబాబు, ఏఐకేఎంఎస్ కార్యవర్గ సభ్యులు ఇనుముల కృష్ణ ,గద్దల సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ ఎన్ఎస్ఎస్ వాలంటర్‌గా కృతిక

ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ : కాకతీయ విశ్వవిద్యాలయం బీటెక్ ఫైనలియర్ విద్యార్థిని కృతిక ప్రియకు బెస్ట్ ఎన్ఎస్ఎస్ వాలంటరీ ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈనెల 15న హనుమకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టర్ స్నేహా శబరీష్ అందజేశారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయం నుండి బెస్ట్ ఎన్ఎస్ఎస్ వాలంటరీ గా గుర్తింపు పొందినందుకు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కె. బిక్షాలు, సూపరిండెంట్ వీరు నాయక్, బోధన బోధనేతర ఉద్యోగులు అభినందించారు.

# వరంగల్ వై ఆకారం బ్రిడ్జిని తక్షణమే మరమ్మతు చేయాలి



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: ఎంసిపిఐయు పార్టీ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శిథిలావస్థలో ఉన్న వై ఆకారం బ్రిడ్జిని నాయకులు కార్యకర్తలు సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, వరంగల్ వై ఆకారం బ్రిడ్జి 10 సంవత్సరాలు నిండాక ముందే బ్రిడ్జి శిథిలావస్థలో మారిందన్నారు. బ్రిడ్జి మొత్తం గుంతలు బడి సలాకు కంకర తేలి ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు రాత్రిపూట వీధిలైట్లు లేక ప్రతిరోజు వేలాదిమంది టూ వీలర్ ఫోర్ వీలర్ వెహికల్స్ నడుపుతున్న వాహనదారులు గుంతలలో పడి కాళ్లు చేతులు విరిగి హాస్పటల్ పాలవుతున్నారు అన్నారు. కోట్లాది రూపాయలను దుర్వినియోగం చేసి బ్రిడ్జిని నిర్మించిన కాంట్రాక్టర్లు నాణ్యతలేని ఐరన్ సిమెంటు తదితర సామాగ్రిని వాడడం వల్ల ఈ పరిస్థితి దాపురించిందని అన్నారు. ఈ విషయంలో అనేకసార్లు ధర్నాలు చేసిన ఆర్అండ్‌బి అధికారులు ప్రజాప్రతినిధులు ఏమాత్ర పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే బ్రిడ్జిని మరమ్మతులు చేసి ప్రజలకు న్యాయం చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగ్గని మల్లికార్జున్ నగర్ కమిటీ సభ్యులు బావు రామస్వామి, శివ, హమాలి సంఘం నాయకులు అడప యాదగిరి, బిక్షపతి, రాజ్ కుమార్, గట్టయ్య, గుమాస్తా సంఘం నాయకులు రాజేందర్, మనోరు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 29 న నెక్కొండకు మందకృష్ణ రాక



ప్రజాపక్షం/నెక్కొండ: ఈనెల 29న నెక్కొండ కు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ రానున్నారని మండలంలో జరిగే సమావేశానికి వేలాది మంది తరలిరావాలని ఈదునూరి వెంకన్న పిలుపునిచ్చారు. ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ లో జరిగిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశానికి పట్టణ అధ్యక్షులు కొలక నూరి శంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గత రెండు నెలలుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్లు పెంచాలని ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, మందకృష్ణ పోరాటం చేస్తున్నారని, పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో చేసిన పోరాటం వల్ల అక్కడ వికలాంగులకు, వితంతువులకు, పెన్షన్లు పెరిగాయని, అదే మాదిరీగ తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అడుగు తున్నామంటూ మంద కృష్ణ తెలంగాణ సర్కార్ ను కోరు తున్నదని ఆయన అన్నారు. పెన్షన్ ఎలాగైనా పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మారంపల్లి కొమ్మలు, మాజీ ఎంపీటీసీ ఇదునూరి ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మంద యాకయ్య, రమేష్, డెక్క యాకయ్య, మాదారపు మహేందర్, తడుగుల జనార్ధన్, అల్వాల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# పలు చెరువులను సందర్శించిన అధికారుల బృందం



ప్రజాపక్షం/నెక్కొండ: వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో ఆదివారం పలు గ్రామాలలోని చెరువులను లో లెవెల్ కాజ్ వేల ను మండల ప్రత్యేక అధికారి డిపి ఓ అనురాధ తో తాసిల్దార్ వేముల రాజ్ కుమార్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ పల్లకొండ రవి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ హంస నరేందర్, సీతారాంపురం మాటూ మత్తడి పోస్తుండడంతో అధికారులకు రైతులకు పలు సలహాలు సూచనలు చేసిన అధికారుల బృందం, అలాగే చంద్రుగొండ లో లెవెల్ బ్రిడ్జి కింది నుండి నీరు వెళుతుంది. వర్షాలు ఎక్కువై పై నుండి నీరు ప్రవహిస్తే వాహనాలను మనుషులను వెళ్లకుండా చూడాల్సింది గా పంచాయతీ కార్యదర్శుని ఆదేశించారు. గొల్లపల్లి గ్రామంలోని ఓడిసి ఎంఎస్ సెంటర్ ను సందర్శించి యూరియా రిజిస్టర్లను పరిశీలించిన అధికారులు, అలాగే నెక్కొండ నుండి పెద్ద కొరుపోలు వెళ్లే దారిలోని లోట్ల వాగు ను సందర్శించిన అధికారులు, రైతులకు, పంచాయతీ కార్యదర్శులకు, అధికారులకు, పలు సలహాలు,సూచనలు ఇచ్చిన మండల ప్రత్యేక అధికారి అనురాధ.

# వాగులు పొర్లుతున్నాయి... అప్రమత్తంగా ఉండాలి



ప్రజాపక్షం/నల్లబెల్లి : కురుస్తున్న వర్షాలతో చెరువులు నిండి మత్తళ్లు పోస్తుండటంతో వాగులు పొర్లుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ జిల్లా నల్లబెల్లి ఎస్ఐ వి.గోవర్ధన్ ప్రజలకు సూచించారు . శనివారం మండలంలోని నందిగామ మధ్యవాగు వంతెనపై నుండి ప్రవహించడంతో అప్రమత్తమై ప్రజలు దాటకుండా ఉండేందుకు ట్రాక్టర్ అడ్డుపెట్టడంతో పాటు భారీ కెడ్లు అమర్చరు . ఈ సందర్భంగా ఎస్ఐ వి.గోవర్ధన్ మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు అప్రత్తమత్తంగా ఉండాలని పాత గోడలు కలిగిన ఇండ్లలో నివసించవద్దన్నారు . ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ వేణు ,విజయ్ తదితరులు పాల్గోన్నారు .

మధ్య వాగును సందర్శించిన మండల అధికారులు : లెంకాలపల్లి మధ్య వాగును తహసిల్దార్ ఎం.క్రిష్ణ ,ఎంపిడిఓ పి.రవిలు సందర్శించి ప్రజల రాకపోకలు బందు చేయించేందుకు భారీకెడ్లు పెట్టి గ్రామపంచాయతి సిబ్బందితో బందోబస్తు పెట్టారు . వరద ప్రాంతాలను సందర్శించి లోతట్టు ప్రాంతాలలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు .

# 21న కాలోజీ కళాక్షేత్రంలో జానపద జాతర

ప్రజాపక్షం/నర్సంపేట : వరంగల్ శంకర్, సారంగపాణిల యాధిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీనా కాలోజి కళాక్షేత్రంలో జరిగే జానపద జాతర ను విజయవంతం చేయాలని పోగ్రాం ఆర్గనైజర్ తాళ్లసునిల్ అన్నారు. వాల్ పోస్టర్ ను శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రోగ్రాం ఆర్గనైజర్ తాళ్ల సునీల్ మాట్లాడుతూ జానపదానికి జవసత్తువలు నింపి ప్రపంచవ్యాప్తం చేసిన, జానపదానికి రెండు కండ్ల లాంటి వారు వరంగల్ శంకరన్న, సారంగపాణిలు అని అన్నారు. శ్రమను మరిచేందుకు జన గొంతు నుండి పుట్టుకొచ్చిన జానపదం సినీ ప్రపంచాన్ని సైతం ఆశ్చర్యానికి గురిచేసిన సంగతి ఆనాడు శంకర్, సారంగపాణిలు ఆలపించిన గేయాలే నిదర్శనం అని అన్నారు. నేడు కాసుల కక్కుర్తి కోసం జానపదం పేరుతో డీజే పాటలను పేరడి పాటలను జానపదాలు అని జనం గుండె గొంతు నుండి వచ్చిన జానపదాలను అపయాస్యం చేస్తున్నారని వాపోయారు. జానపదాలకు పుట్టినిల్లు అయిన ఓరుగల్లు ఉమ్మడి జిల్లా కళాకారుల ఆధ్వర్యంలో వరంగల్ శంకర్ సారంగపాణిల వారసత్వాన్ని కొనసాగించడం కోసం వారు ఆలపించిన నాటి జానపద పాటలు నేటి తరానికి అందించడం కోసం ఈ యొక్క మహత్తరమైన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఉమ్మడి వరంగల్ జిల్లా కళాకారులందరూ, ప్రజలందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని వరంగల్ శంకర్ సారంగపాణిల యాదిలో జరిగే జానపద జాతరను జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రకృతి కవి యోచన, పడిదం రాజేందర్, గాదె పాక బాబు, నెల్లుట్ల సుమన్, బరిగెల రవీందర్, భాస్కర్, మౌనిక, రాధిక, సుమలత, లలిత తదితరులు పాల్గొన్నారు

# నేరెళ్ళకు బస్సు సౌకర్యం కల్పించాలి

ప్రజాపక్షం/కమలాపూర్: కమలాపూర్ మండలం మాదన్నపేట గ్రామస్థులు బస్సు సౌకర్యం కల్పించాలని పరకాల డిఎం కి వినతి పత్రం అందించారు. శనిగరం గునిపర్తి గ్రామాల మధ్యలో బస్సు సౌకర్యం లేకుండా నిత్యం పరకాల హన్మకొండ ప్రాంతాలకు వెళ్ళాలి అంటే ఇబ్బందులు పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. పరకాల నుండి వయా శనిగరం, మాదన్నపేట, గునిపర్తి, అంబాల మీదుగా హన్మకొండ కు బస్సు సర్వీస్ కల్పించాలని మాదన్నపేట గ్రామానికి చెందిన బిసి సంక్షేమ సంఘం కమలాపూర్ మండల అధ్యక్షులు కత్తి రమేష్, తడక రమేష్, మొకిన రాజయ్య, మహిళా సంఘం పల్లె రమాదేవి, రజిత, వినోద, స్వరూప, తేజస్విని, ఓదెలక్ష్మి , మౌనిక కోరారు.

# సిఎం, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపిన వేణుగోపాల్ గౌడ్

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : ఆగస్టు 18న హైద్రాబాద్ లోని రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ, జయంతి ఉత్సవాలకు, వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధిగా, విద్యావేత్త, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు, సామాజిక వేత్త అయినటువంటి గౌడ సంఘం నేత వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ నీను గత 20 సంవత్సరాల నుండి వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీసీ సామాజిక వర్గానికి, గౌడ సామాజిక వర్గానికి చేస్తున్న సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తనకు ఈ గౌరవప్రదమైన, అరుదైన అవకాశం ఇవ్వడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలకు తనను రాష్ట్ర కన్వీనర్ గా నియమించడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈనెల 18న, జరిగే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గౌడ సోదరులంతా అత్యధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఆర్టిటి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పిల్లలకు యూనిఫారం

ప్రజాపక్షం/వెంకటాపూర్ : ఆర్టిటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వెంకటాపూర్ మండల కేంద్రంలోని పేద విద్యార్థులకు 150 మంది పిల్లలకు స్కూలు యూనిఫామ్ లు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు హాజరై మాట్లాడుతూ పెద్ద విద్యార్థులు చదువులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీటి పేటీఎం సంజీవ కుమార్, డాక్టర్ రమేష్, సిఈఓ ప్రతాప్, స్టాఫ్ నర్స్ ప్రమీల పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు..








**ప్రజాపక్షం/ సిర్పూర్ (టి):**సిర్పూర్ (టి) మండలంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. చిన్నారులు శ్రీకృష్ణ వేషధారణలో అందరిని ఆకట్టుకున్నారు. గోపికల వేషాలలో చిన్నారులు నృత్యాలు, పాటలతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆలయాలలో భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలాభిషేకం, మకరందాలంకరణ, పండుగ సందడి వాతావరణం నెలకొంది.

**ఆసిఫాబాద్ :**శ్రీ కృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా అధ్యక్షుడు, బిజెపి నాయకుడు అరిగెల నాగేశ్వర్‌రావు నివాసంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పండుగ దేశవ్యాప్తంగా జరుపుకునే పవిత్ర పండుగ అని, శ్రీకృష్ణుడు చూపిన బాటలో అందరూ నడిచి తమ తమ జీవితాలను ఆనందంగా తీర్చిదిద్దుకోవాలని ఆయన కోరారు. భగవద్గీతను లోకానికి ఉపదేశించి శ్రీకృష్ణుడు జగద్గురువు అయ్యారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ మండల అధ్యక్షుడు రవి, ఐలవేణి సంతోష్, బోయిని మల్లేష్, బండి శ్రీనివాస్, వెంకటేష్, మేకల భీమేష్, బలరాం నాయక్, మల్లేష్, తిరుపతిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**నిర్మల్ టౌన్:**నిర్మల్ జిల్లా కేంద్రంలోని శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో శనివారం శ్రీకృష్ణ జాన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకల్లో భాగంగా చిన్నారులు శ్రీకృష్ణుడు,గోపికల వేషధారణలో అలరించారు.వారి అలంకరణలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామ్ ప్రకాష్ మాట్లాడుతూ,శ్రీకృష్ణుడి జీవిత విశేషాలను,జన్మాష్టమి ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.ఈ వేడుకలు విద్యార్థులకు శ్రీకృష్ణుడి పై భక్తి భావాన్ని,భారతీయ సంస్కృతిపై అవగాహనను పెంచేందుకు ఎంతగానో తోడ్పడ్డాయని తెలిపారు.

**బోధన్:**శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని బోధన్ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఇస్కాన్ బోధన్ భక్తి సెంటర్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇస్కాన్ ప్రతినిధులు బోధన్ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో శనివారం నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వారు నిర్వహించిన హరినామ సంకీర్తన సాంస్కృతిక కార్యక్రమాలు, మహాశంఖాభిషేకం మహా హారతి, రత్న మయిరాధికా దేవి దాసి ద్వారా ఉపన్యాసం, సంకీర్తన మహా యజ్ఞం కార్యక్రమాలను తిలకించారు. చిన్నారుల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ మేరకు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులు, భక్తులు, చిన్నారులు పాల్గొన్నారు.

**నిజామాబాద్ :**జయజనార్ధన్ కృష్ణ రాధికా పతే కృష్ణం జగద్గురుం రా రా కృష్ణయ్య రా రా కృష్ణయ్య, ముకుందా.. ముకుందా.. అంటూ భక్తులు భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు. నగరంలో పలు ఆలయాల్లో ఇళ్లలో చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణ వేయించారు. విశేషదారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. శ్రీకృష్ణాష్టమి వేడుకల శోభ నగరంలో సంతరించుకుంది. శ్రీకృష్ణాష్టమి వేడుకలతో దేవదేవుని సేవలో భక్తులు తరించారు. కార్యక్రమంలో కిషన్, శంకరయ్య, లక్ష్మీనారాయణ, గుండయ్య, శంకరయ్య, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

**ఎడపల్లి:**శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకొని ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు గోకులష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు ప్రజలు తమ తమ ఇండ్లలో శ్రీకృష్ణుని ప్రతిమలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉపవాసాలు పాటించారు. సాయంత్రం మండలంలోని పలు గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన ఉట్టికొట్టే కార్యక్రమంలో ప్రజలు, యువకులు, చిన్నారులు ఉత్సహంగా పాల్గొన్నారు.ఉట్టి కొట్టేదుకు యువకులు పోటీ పడ్డారు. హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేకంగా భజనలు చేస్తూ యువకులు ఉట్టికొట్టేందుకు ఉత్సహం చూపారు. జాన్కంపేట్ గ్రామంలో కృష్ణుని, గోపికల వేషధారణలో చిన్నారులను అలంకరించగా ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొని ఉట్టి కొట్టేందుకు పోటీ పడ్డారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.

**ఎడపల్లి:**శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఎడపల్లి మండలంలోని గవర్నమెంట్, ప్రైవేట్ స్కూళ్లలో శ్రీ కృష్ట జన్మాష్టమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాధ కృష్ణుని వేషధారణలో విద్యార్థులను అందంగా అలంకరించారు. పాఠశాలలకు శనివారం సెలవు కావడంతో శుక్రవారం నాడు జన్మాష్టమి వేడుకలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. పలు గ్రామాల్లోని ప్రైమరీ స్కూళ్లలో అలాగే జాన్కంపేట్ గ్రామంలోని ఇమేజ్ పబ్లిక్ స్కూల్లో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీకృష్ణుని వేషధారణలో ఉన్న విద్యార్థులతో పాటు పలువురు విద్యార్థినీ విద్యార్థులుఉట్టిని కొట్టేందుకు పోటీ పడ్డారు. అనంతరం విద్యార్థులకు ప్రసాదాన్ని వితరణ చేశారు.

## భారీ వర్షాలకు కూలిపోతున్న ఇల్లు.. పాఠశాలలో పునరావసం




**ప్రజాపక్షం/ఎడపల్లి:**భారీ వర్షాల కారణంగా ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ గ్రామంలో ఒక కుటుంబం పునరావాసం పొందింది. డేగ రాజమణి, డేగ శిరీషల ఇంటి పై కప్పు పూర్తిగా పెచ్చులు పూడిపడటం ప్రారంభించడంతో అధికారులు వెంటనే స్పందించి వారిని సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఇటీవల కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాల వల్ల ఆ ఇంటి పై కప్పు ఏ క్షణమైనా కూలిపోయే ప్రమాదం ఉందని అధికారులు గుర్తించారు. ప్రజల బద్రతే తమ ప్రధాన కర్తవ్యమని భావించిన అధికారులు, ముందస్తు జాగ్రత్త చర్యగా ఆ కుటుంబాన్ని ఠాణాకలాన్ గ్రామంలోని పాఠశాల భవనంలోకి మార్చారు. గ్రామస్తులు కూడా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ప్రభుత్వం తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న త్రివేణి సంఘమం



**ప్రజాపక్షం/ఎడపల్లి:**రెంజల్ మండలంలోని కందకుర్తి త్రివేణి సంఘమం వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుంది. గత కొన్ని రోజులుగా మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు మంజీరా నది నుంచి భారీగా వరద నీరు చేరడంతో కందకుర్తి వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది. ఇలాగే వరద ఉధృతి కొనసాగితే గోదావరి నదిలో ఉన్న శివాలయం మునిగిపోతుందని స్థానికులు పేర్కొన్నారు. ప్రతి ఏడాది వర్షాకాలంలో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుందని దీంతో గోదావరి నదిలో గల శివాలయం పూర్తిగా నీట మునుగుతుందని వారు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె శ్రీధర్‌కు ఉత్తమ పురస్కారం



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కె శ్రీధర్ కు ఉత్తమ సేవలను అందిం చి నందుకుగాను ఉత్తమ సేవా పురస్కారం మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఒబేదుల్లా కోత్వాల్ సాహెబ్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది కే శ్రీధర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిజామాబాద్ టు జహిరాబాద్ బస్సు ప్రారంభం

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజామాబాద్ నుండి జహిరాబాద్ కు కొత్త బస్సు సర్వీసును బాన్సువాడ డిపో మేనేజర్ సరితాదేవి శనివారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ బాన్సువాడ నుండి ఉదయం బయలుదేరి బస్సు నిజామాబాద్‌కు 8.45 గం.లకు చేరుకుని తిరిగి నిజామాబాద్ నుం డి 9 గం.లకు ప్రారంభమై నిజాంసాగర్ బ స్టాండుకు 11.35 గం.లకు వచ్చి తిరిగి 11.40కి జహిరాబాద్‌కు బయలుదేరి మధ్యాహ్నం 3 గం.లకు బస్సు జహిరాబాద్‌కు చేరుకుని అక్కడ నుండి తిరిగి బయలుదేరి రాత్రి 8 గం.లకు నిజామాబాద్ చేరుకుంటుందని, ప్రయాణికులు ఈ బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలని డీఎం సూచించారు.

## తోర్పేల్ అలుగు మంజీరా డ్యామ్,మహబూబ్ సాగర్ చెరువుల ఎస్‌పి సందర్శన

**ప్రజాపక్షం/సంగారెడ్డి :**మంజీరా డ్యామ్ కొండాపూర్ మండలంలోని తోర్పేల్ అలుగు ,మహబూబ్ సాగర్ చెరువుల సందర్శించారు. అత్యవసర సమయంలో 100 డైల్ చేయవలసిందిగా జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ స్థానిక ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ఎగువ ప్రాంతాల నుండి వచ్చి చేరుతున్న వరద ప్రవాహం వలన సింగూరు ప్రాజెక్టు కు వరద తాకిడి ఎక్కువ అయిందని తద్వారా దిగువ ప్రాంతాలకు నీటిని వదులుతున్నారన్నారు. ఈసందర్భంగ జిల్లా ఎస్పీ మంజీర డ్యామ్‌ను సందర్శించి డ్యామ్ సామర్థ్యం నీటి మట్టాన్ని పరిశీలించి డ్యామ్ నుండి నీటీని దిగువకు వదిలితే ఎదురయ్యే సమస్యలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంగారెడ్డి మహబూబ్ సాగర్ కొండాపూర్ మండలంలోని తేర్పోల గ్రామం చెరువు వద్ద ప్రవహించే అలుగు ను ఎస్పీ ప్రత్యక్షంగా సందర్శించి ముందస్తు చర్యలు తీసుకోవలసిందిగా అదికారులకు సూచించడం జరిగింది. జలాశయాలకు సమీపంలో లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,వీలైతే సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని అత్యవసర సమయంలో డయల్ 100, పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 871 12656739 ను సంప్రదించవలసిందిగా సూచించారు. ఈ విజిటింగ్‌లో ఎస్పీ వెంబడి సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్యగౌడ్, టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్, రూరల ఎస్ఐ రవీందర్ కొండాపూర్ సి.ఐ సుమన్ కుమార్, ఎస్ఐ సోమేశ్వరి, కొండాపూర్ ఎంఆర్ఓ ఇరిగేషన్ అధికారులు తదితరులు ఉన్నారు.